# కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- తిప్పర్తి మండలంలో విస్తృత ప్రచారం



తిప్పర్తి : ఎల్లమ్మగూడెంలో పత్తి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

తిప్పర్తి, నవంబర్ 3 : ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి మోసపోవద్దని, అభివృద్ధి చేసే వారికే మళ్లీ బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లమ్మగూడెం, ఆరెగూడెం, మామిడాల, గోదావరిగూడెం, యాపలగూడెం, ఇం డ్లూరు, వెంకటాద్రిపాలెం, పజ్జూరు, ఎర్రగడ్డలగూడెం, సోమోరిగూడెం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 యేండ్లలో చేయలేని అభివృద్ధిని ఐదేండ్లు చేసి చూపించానని, మామిడాల వద్ద బ్రిడ్జి నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో రూ.కోట్లతో సీసీ రోడ్లు ఇతర మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. రెండోసారి ఎమ్మెల్యే ఆశీర్వదించాలని, ప్రతి ఒక్కరికీ అండగా మరింతగా సేవ చేస్తానన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

మండలంలోని మామిడాల గ్రామానికి చెందిన వివిధ పార్టీల 10 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్, చాడ కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు లొడంగి గోవర్దన్, జీడిపల్లి వెంకట్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి ,వి.నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ సందీప్‌రెడ్డి, సర్పంచులు గాదె సంధ్య, కడారి మంగమ్మ, మార్త శ్రీదేవి, మోయిజ్, నాయకులు కందుల లక్ష్మయ్య, బొల్లెద్దు వెంకన్న, నవీన్, సైదులు ,జ్యోతి, పాల్గొన్నారు.

### కనగల్ మండలంలో..

నల్లగొండ సిటీ : కనగల్ మండలం ఎంగౌరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మండలి పరమేశ్, బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి మండలి సరితాఆంజనేయులు, ఉపసర్పంచ్ నాగులవంచ శ్రవణ్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొందరి మాయ మాటలు నమ్మి కాంగ్రెస్‌లో చేరారని, తిరిగి సొంత గూటికి రావడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాషా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడే గోన రవీందర్‌రావు, మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్‌రావు, గౌరారం సర్పంచ్ నాగులవంచ సులక్షణాశేఖర్‌రావు పాల్గొన్నారు.



ఇందిరాబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

## చిన్న నారాయణపురం సర్పంచ్‌కు మండలి చైర్మన్ గుత్తా పరామర్శ

నార్కట్‌పల్లి, నవంబర్ 3 : మండలంలోని చిన్న నారాయణ పురం సర్పంచ్ కొత్త నర్సింహ భార్య ఇందిరాబాయి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుక్రవారం ఇందిరాబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం నర్సింహ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మనోధైర్యం చెప్పారు.

ఆయన వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, బాణాల భాస్కర్ రెడ్డి ఉన్నారు.

## కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలన



కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నల్లగొండ, నవంబర్ 3: సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్ర శివారులోని దుప్పలపల్లి గోడౌన్‌లో కౌంటింగ్ నిర్వహించనున్నందున కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ శుక్రవారం పరిశీలించారు. సదరు గోడౌన్‌లో ఆరు నియోజక వర్గాలకు సంబంధించిన కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్స్ పరిశీలించి ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ హాల్‌లో బారికేడ్లు ఏ విధంగా చేయాలో సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాలు జరుగకుండా రక్షణ ఏర్పాట్లు చేయాలని ఈవీఎంలు భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. స్ట్రాంగ్ రూమ్‌కు ఒక వైపు మాత్రమే దారి ఉండాలని సూచిస్తూ రిటర్నింగ్ అధికారి పోస్టల్, బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై సూచనలు చేశారు. అలాగే కౌంటింగ్ హాళ్లు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని.. ఈ నెల 8లోపు ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పీఆర్‌ఈఈ తిరుపతయ్య, సర్వే ల్యాండ్స్ ఏడీ శ్రీనివాసులు, డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డీఎం నాగేశ్వర్‌రావు ఉన్నారు.



దండంపల్లిసమావేశంలో మాట్లాడుతున్నా చీర పంకజ్ యాదవ్

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్

నల్లగొండ రూరల్, నవంబర్ 3 : ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నల్లగొండ ఎమ్మెల్య అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్ పిలుపునిచ్చారు. మండలంలోని దండంపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తలు, గ్రామ కమిటీ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నాయకత్వంలోనే నల్లగొండ అద్భుతమైన అభివృద్ధి జరిగిందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, మహిళ విభాగం అధ్యక్షురాలు కొప్పుల విమలమ్మ, చింత పుష్పాసైదులు, కోట్ల జయపాల్‌రెడ్డి, మామిండ్ల సైదులు, ఐతగోని విజయ్, రవి, రొమ్ముల నాగయ్య పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి

## బీఆర్ఎస్‌లో చేరిక

నల్లగొండ, నవంబర్ 3 : నల్లగొండ పట్టణంలోని 44వ వార్డు కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు కంచర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ 20 ఏండ్లుగా నల్లగొండను పట్టించుకోని కోమటిరెడ్డి ఇవ్వాళ ఏం అభివృద్ధి చేస్తానని వస్తున్నట్లు ప్రశ్నించారు. కొందరు నాయకులను డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసినంత మాత్రన ప్రజలు ఓట్లు వేయడానికి సిద్ధంగా లేరని అన్నారు. వారికి తగిన బుద్ధి చెప్పాలంటే భూపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. బీఆర్ఎస్‌తోనే నల్లగొండ అభివృద్ధి సాధ్యమన్నారు. బీజేపీవైఎం పట్టణ కార్యదర్శి కత్తుల కిశోర్, బీజేపీ నేతలు కత్తుల సంపత్, వినోద్ బాబు, కాంగ్రెస్ నేతలు కోటి నారాయణ, మైసయ్య, శంకరయ్య, మోహన్, ప్రశాంత్, షేక్ లతీఫ్, ముత్తయ్య, శ్యామ్ ప్రసాద్, ఇబ్రహీం, మల్లయ్య, వెంకన్న, లింగస్వామి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 'సస్' పరీక్ష

రామగిరి, నవంబర్ 3: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పరిశీలనకు విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా SEAS ( ది స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెం ట్ సర్వే) పరీక్ష నిర్వహించారు. నల్లగొండ జిల్లాలో పలు పాఠశాలలను డీఈఓ బి.భిక్షపతి, విద్యాశాఖ సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు వీరేంద్ర, ఆర్.రామచంద్రయ్య పరిశీలించారు. అలాగే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సమీపంలోని బీఈడీ కళాశాలల విద్యార్థులు, మోడల్ స్కూల్ ఇంటర్మీడియేట్ విద్యార్థులు పర్యవేక్షించారు.

### మునుగోడు 22 పాఠశాలలో..

మునుగోడు : ప్రభుత్వ పాఠశాలల్లో 3,6,9 తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు తెలుసుకోవడానికి స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షను మండలంలో 22 పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. డీఈఓ భిక్షపతి మండల కేంద్రంలోని కేజీబీవీ, చీకటిమామిడిలోని యూపీఎస్ పరీక్ష కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం కేజీబీవీలోని చదువుచున్న ఇంటర్మీడియట్ విద్యార్థినిలతో మాట్లాడుతూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు.

## పదో తరగతి వార్షిక పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

రామగిరి, నవంబర్ 3: జిల్లా వ్యాప్తంగా అన్ని యజమాన్యాల పరిధిలో 2023-24 విద్యా సంవత్సరంలో ఆయా పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మార్చి 2024లో జరుగబోయే వార్షిక(పబ్లిక్) పరీక్షల ఫీజుల చెల్లింపు షెడ్యూల్‌ను రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిందని డీఈఓ బి.భిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అపరాద రుసుం లేకుండా ఈనెల 17లోగా, డిసెంబర్ 1లోగా రూ. 50 అపరాద రుసుంతో , డిసెంబర్ 11లోగా రూ 200 అవపరాద రుసుంతో, డిసెంబర్ 20లోగా రూ. 500 అపరాద రుసుంతో ఫీజులు చెల్లించడానికి అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ. 125, మూడు సబ్జెక్టులు లేదా అంతకన్న తక్కువ ఉంటే రూ.110, మూడు సబ్జెక్టులు అంతకన్న ఎక్కువగా ఉంటే రూ. 125, రెగ్యులర్ ఓకేషనల్ విద్యార్థులు రూ. 60 అదనంగా చెల్లించాలని సూచించారు. నిర్ణీత ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తే ఆయా పాఠశాలలపై నిబంధనమేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టి వేత

నల్లగొండ, నవంబర్ 3 : అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న, నిల్వ ఉన్న మద్యాన్ని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగం శుక్రవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. నల్లగొండలోని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలంలో చెన్నయ్య బైక్‌పై 120 క్వార్టర్లు తీసుకెళ్తుండగా, గోవిందాపురం బెల్ట్ దుకాణంలో మరో 39 క్వార్టర్లు పట్టుకొని సీజ్ చేసి మొత్తంగా ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి బైక్ సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఐ కృష్ణ, సిబ్బంది శేఖర్‌రెడ్డి, బ్రహ్మం, రమేశ్, ప్రశాంత్ పాల్గొన్నట్లు తెలిపారు.

## కార్తీక మాసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నల్లగొండ సిటీ, నవంబర్ 3: కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరుణాచలం, పంచారామం, సింహచలం, సత్రశాల, శ్రీశైలం, శబరిమల ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం రీజియన్‌లోని పలు డిపోల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు ఈనెల 13 నుంచి 30 వరకు నడుపుతున్నట్లు ఆర్‌టీసీ ఆర్‌ఎం శ్రీదేవి తెలిపారు. భక్తులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## తొలిరోజు 11 నామినేషన్లు దాఖలు

నల్లగొండ, నవంబర్ 3: సాధారణ ఎన్నికలకుఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో సోమవారం తొలి రోజు జిల్లా వ్యాప్తంగా 12 నామినేషన్లు దాఖలు అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఆరు నియోజక వర్గాలు ఉండగా ఆయా ప్రాంతాల్లో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఆర్వో కేంద్రాలు ఏర్పాటు చేసి సంబంధిత ఆర్వోలు నామినేషన్లు స్వీకరించారు. దేవరకొండలో తొలి రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాక పోగా నాగార్జున సాగర్ నుంచి ఒక స్వతంత్ర్య అభ్యర్థి నామినేషన్ వేశారు. మిర్యాలగూడ నుంచి స్వతంత్ర్య అభ్యర్థులు ఇద్దరు నామినేషన్ వేయగా నల్లగొండ నుంచి ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ నుంచి పిల్లి రామరాజు యాదవ్, స్వతంత్ర అభ్యర్థి ఒక్కరు నామినేషన్ వేశారు. మునుగోడులో ముగ్గురు స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్లు వేయగా, నకిరేకల్ నుంచి ఇద్దరు స్వతంత్ర్య అభ్యర్థులు, బీఎల్ఎఫ్ నుంచి నూనె వెంకటస్వామి నామినేషన్ వేశారు. అయితే ఈ నెల 10 వరకు ఆరు నియోజక వర్గాల్లో ఏర్పాటు చేసిన ఆర్వో కేంద్రాల్లో ఈ నామినేషన్లు స్వీకరించనుండగా 13న స్క్రూటినీ చేపట్టి 15న ఉపసంహరణ చేపట్టి అదే రోజు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి బీ ఫామ్‌లు ఇచ్చిన వారికి అవే గుర్తులు కేటాయించనున్నారు. స్వతంత్ర్య అభ్యర్థులకు మాత్రం ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఎంపిక చేసిన గుర్తులు కేటాయించనున్నారు. ఈ నెల 8, 9వ తేదీల్లో మంచి రోజులు ఉండటంతో అదే రోజు ఎక్కువ మంది వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.